MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 24 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# అవినీతికి అడ్డాగా మారిన

# తాండూరు బల్దియా..!

- గతంలో పనులు చేయకుండానే బిల్లులు..!
- మున్సిపల్ కమిషనర్, అధికారుల పై కేసునమోదు...!
- కార్మికుల పేరుతో రూ. 50 లక్షల్లో భారీ కుంభకోణం...!
- విజిలెన్స్ దాడులు జరిగే అవకాశం..?

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**

తాండూరు మున్సిపాలిటీ అవినీతికి కేరాఫ్ అడ్డాగా మారిపోయింది. గతంలో పనులు చేయకుండానే చేసినట్లు రాసుకుని పెద్ద ఎత్తున నిధులను దోచుకున్నారు.ప్రస్తుతం ఏకంగా కార్మికుల సొమ్ముకే ఎసరుపెట్టేశారు. మున్సిపల్ స్పెషల్ అధికారి, అధికారులు కలిసి కార్మికుల పేరుతో భారీ కుంభకోణం చేశారని విమర్శలు వస్తున్నాయి. జిల్లా అడిషనల్ కలెక్టర్ అనుమతి తీసుకుని మున్సిపాలిటీలో టెండర్లు లేకుండా మెటీరియల్ కొనుగోలు

2లో



## చెత్తచెదారాలు, డ్రైనేజీలపై ప్రజలకు అవగాహన కల్పించిన కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):**

బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర ఆధ్వర్యంలో కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమావారం కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్‌లోని మారుతీనగర్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే 15వ డివిజన్‌లోని శాంతినగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. 20వ డివిజన్‌లోని కాళీమందిర్ జంక్షన్‌లో పబ్లిక్ టాయిలెట్స్ క్లీనింగ్ పనులను పర్యవేక్షించారు. అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ అహ్మద్ , వర్క్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తక్కువ ధరకే బంగారమంటూ మోసం

**సుల్తాన్ బజార్, జూన్ 23 :**

తక్కువ ధరకే బంగారం ఇస్తామంటూ నమ్మించి మోసానికి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర అటెన్షన్ డైవర్షన్ ముఠా నాయకుడిని అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ.40లక్ష ల నగదును స్వాధీనం చేసుకోగా, మరో ఇద్దరు నిందితు లు పరారీలో ఉన్నారు. ఈ మేరకు సోమవారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి.. ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ నరసయ్య, సుల్తాన్‌బజార్ ఏసీపీ మట్టయ్య, అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ రవి, డీఐ రవి కిరణ్‌లతో కలిసి వివరాలు వెల్లడించారు.

కర్ణాటక రాష్ట్రం, రాయచూరు జిల్లా, మాన్వి గ్రామానికి చెందిన జయ కుమార్ (50) రోప్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటాడు. అదే జిల్లా ముద్గల్ ప్రాంతానికి చెందిన ఉదయ్ (35), సందీప్ (24)లతో కలిసి ముఠాను ఏర్పాటు చేశాడు. సగం ధరకు అసలు బంగారం ఇస్తామంటూ బాధితులను దృష్టి మళ్లించి మోసాలకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగానే జయకుమార్.. మార్చి 20న చౌటుప్పల్ భరత్‌నగర్ కాలనీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మునుకుంట్ల నిరంజన్‌కు ఫోన్ చేశాడు. తన పేరు రెడ్డి అని.. అసలైన బంగారాన్ని సగం ధరకే అమ్ముతానంటూ నమ్మించాడు. తరచూ ఫోన్‌లు చేస్తుండడంతో నిరంజన్.. వ్యాపార భాగస్వామి, స్నేహితుడు ధర్మేందర్, సాయిలకు చెప్పాడు. ఈ ముగ్గురు.. పెద్ద అంబర్‌పేట్‌లో రెడ్డి, అతని సహచరుడు రఘుతో బంగారం కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్నారు. మే 12న ఉదయం 10.00 గంటలకు నగదుతో దిల్‌సుఖ్‌నగర్‌కు రావాలని రెడ్డి(జయకుమార్) కోరారు. దీంతో నిరంజన్ స్నేహితులతో కలిసి కారులో రూ.65 లక్షల నగదుతో అక్కడికి వచ్చారు.

# అవినీతికి అడ్డాగా మారిన తాండూరు బల్దియా..!

చేశారు. ఏకంగా రూ. 50 లక్షలతో మెటీరియల్ ను కొనుగోలు చేయడంతో భారీ కుంభకోణం జరిగిందనే అనుమానాలకు దారి తీసింది. ఈ బాగోతం అంతా స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి తెలియకుండానే ఈ వ్యవహారం జరగడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. దీన్ని బట్టి చూస్తే తాండూరు మున్సిపల్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందనే అర్థమవుతోంది.

**నాడు పనులు చేయకుండానే బిల్లులు..!**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2వ దశ పట్టణ ప్రగతి పథకంలో భారీ కుంభకోణం జరిగిందని మాజీ కౌన్సిలర్ వర్ల శ్రీనివాస్ రెడ్డి ఏసీబీ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. 2వ దశ పట్టణ ప్రగతి పథకంలో డీఈ యూసుఫ్ ఆదేశాల మేరకు, 20 గంటల పాటు ఇటాచి ప్రొక్లైనర్ను ఉపయోగించి చిలకవాగులో మిగిలిన పనులను పూర్తి చేశారు. వారు తప్పుడు బిల్లులు సృష్టించి, 144 గంటలు ఉపయోగించినట్లు చూపిస్తూ రూ.5 లక్షలు క్లెయిమ్ చేశారని విచారణలో తేలింది. పనులు చేయకుండానే చేసినట్లు రాసుకుని పెద్ద ఎత్తున నిధులను దోచుకున్నారని తేలింది. కమిషనర్ కంకటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మొహమ్మద్ యూనస్, అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల మహేష్ లు ఒకరితో ఒకరు కుమ్మక్కయ్యారు, తాండూర్ మున్సిపాలిటీ కింద చేయని పనులకు తప్పుడు బిల్లులు క్లెయిమ్ చేసుకున్నారని తేలింది. తప్పుడు బిల్లులు పెట్టి మున్సిపాలిటి నుంచి సుమారు రూ.కోటి వరకు నిధులు దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. త్వరలో నిందితుల పై ఏసీబీ అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. తాండూరు మున్సిపల్ లో పనిచేస్తున్న సుమారు 250 మంది పారిశుద్ధ్య కార్మికులకు ప్రతిఏటా అలవెన్స్ మెటీరియల్ కింద సలికెలు, చెప్పులు, బెల్లం, కొబ్బరి నూనె, సబ్బులతో పాటు తదితర సామాగ్రిని పంచుతారు. మెటీరియల్ కొనుగోలు కోసం ప్రతి ఏటా రూ. 10 నుంచి 15 లక్షల వరకు ఖర్చు చేశారు. అది కూడా ఆనవాయితీ టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తారు. అయితే ఈ సారి మెటీరియల్ కొనుగోలు కోసం రూ. 40 లక్షల ప్రతిపాదన తీసుకవస్తే అందరు వ్యతిరేకించారు. గతంలో తిరస్కరించిన రూ. 40 లక్షలతో కాకుండా ఏకంగా రూ. 50 లక్షలతో మెటీరియల్‌ను కొనుగోలు చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ భాగోతం అంతా స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి తెలియకుండానే జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ కుమార్ అనుమతితో చేసినట్లు సమాచారం. కార్మికుల పేరు అడ్డం పెట్టుకొని రూ. 50 లక్షల మెటీరియల్ కొనుగోలు భారీ కుంభకోణం జరిగిందని విమర్శలు వస్తున్నాయి.

**విజిలెన్స్ దాడులు జరిగే అవకాశం..!**

మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవినీతి పై వర్ల శ్రీనివాస్ రెడ్డి ఏసీబీ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఏసీబీ, విజిలెన్స్ అధికారులు విచారణలో అవినీతి బాగోతం బయటపడింది. అయితే మున్సిపాలిటీ అధికారులు ఎమ్మెల్యేకు తెలువకుండానే రూ. 50 లక్షలతో మెటీరియల్ కొనుగోలు చేయడంతో కాంగ్రెస్ నాయకులు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది.మున్సిపాలిటీలో జరిగిన అవినీతి గురించి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ లకు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. దీంతో మళ్లీ తాండూరు మున్సిపల్ కార్యాలయం పై ఏ రోజు ఏ క్షణమైనా విజిలెన్స్ దాడులు జరిగే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ లు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారో వేచి చూడాల్సిందేనని పలువురు అనుకుంటున్నారు.నిన్న మొన్నటిదాకా పట్టణానికే పరిమితమైన అవినీతి బాగోతం మళ్లీ ఉన్నతాధికారులకు తెలుస్తుందేమోనని మున్సిపల్ శాఖ అధికారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఏదేమైనప్పటికీ సంబంధిత అధికారులు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అవినీతి పై విచారణ జరిపి నిజానిజాల నిగ్గు తేలుస్తారో లేదో వేచి చూడాలని పట్టణ ప్రజలు పలువురు గుసగుసలాడుతున్నారు.

## డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జనసంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ 2 అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లెలగూడ రాఘవేందర్ నగర్ కమిటీ హాల్ దగ్గర చెట్లు నాటి ఘన నివాళు లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ నెంబర్ 139, 149 లో చెట్లు నాటే కార్యక్రమం జరిగింది. కార్పొరేషన్ బూతులలో రేపు మరికొన్ని చెట్లు నాటే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల రాములు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సోమేశ్వర, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, బడంగ్పేట్ మాజీ అధ్యక్షులు వెంకట రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సుల ప్రభాకర్, జగన్, వేణు గోపాల్ రెడ్డి, కసిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గోపీనాథ్, తుమ్మల రమేష్, సత్తయ్య, అమర్నాథ్, రంగారెడ్డి, సుధాకర్, మల్లేష్, సిద్దాల శ్రీనివాస్, ఆనంద్, ప్రసాద్, రాఘవేందర్, హైందవి, రజిని, కిషోర్, నిఖిల్, భారత్, బీజేవైఎం నాయకులు, పాల్గొన్నారు.

## సంస్థాగత నిర్మాణంపై కాంగ్రెస్ దృష్టి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ఎఐసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గంలో అడుగులు ముందుకు వేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీసీసీ అధ్యక్ష పదవి మినహాయించి మిగిలిన కమిటీలన్ని దాదాపుగా రద్దు అయ్యాయి. పార్టీ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలన్న పిసిసి ఆదేశం మేరకు, పార్టీ సంస్థాగత ఎన్నికల పరివేక్షకుల సూచనలతో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కె.ఎల్.అర్ సమన్వయంతో నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధం అవుతోంది. అందులో బాగంగా నేడు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పార్టీ కంస్టర్ కన్వీనర్ కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి,కోఆర్డినేటర్ యుగంధర్ గౌడ్, సభ్యులు బండ వేణుగోపాల్, యాదయ్య ముదిరాజ్, జాపాల బలరామ్, శ్రీనివాస్ కురుమ, జ్ఞానేశ్వర్ చారీ, ఏకుల మహేందర్ తదితరులు మహేశ్వరం మండలంలోని పోరండ్ల, కోళ్ళపడుకల్, లిల్లిపూర్, గట్టుపల్లి, వున్న అవగాహనను స్థానిక కాంగ్రెస్ నాయకులతో అడిగి తెలుసుకున్నారు.

## తేజస్వీనగర్ కాలనీలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

**గండిపేట్(క్రైం మిర్రర్):** డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా లాలా లజపత్ శక్తి కేంద్రం తేజస్వీనగర్ ఇంచార్జీ రాచూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామమూర్తి, యాదయ్య, రఘునందన్, రంధీర్‌సింగ్, మునీందర్, ప్రభాకర్‌రెడ్డి, సుందర్, రవి, అప్ప, సంతోష్, శర్మ, ప్రకాష్, రిత్విక్, సుబ్బారావు, డాక్టర్ రమేష్, సంజయ్‌జాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## మణికొండలో ఘనంగా డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీలోని మల్లన్న స్వామి దేవాలయం వద్ద డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్యామ్‌ప్రపసాద్ ముఖర్జీని స్మరిస్తూ భారతదేశం ఐక్యతకు సమగ్రత కోసం తన ప్రాణాలు అర్పించిన మహనీయుడని, ఒకటే దేశం ఒకటే జెండా, ఒకటే దేశంలో రెండు జెండాలు ఇద్దరు అధ్యక్షులు ఉండకూడదని ఆర్టికల్ 370 రద్దు అనే లక్ష్యంతో పోరాడిన వ్యక్తి ఆయన ఆశయాలు కొనసాగిస్తూ ముందుకు వెళ్తామన్నారు. అమ్మకు వందనం కార్యక్రమంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర సెక్రటరీ ఆకుల విజయ, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, జై, సిద్ధప్ప, కోఆప్షన్ సభ్యులు జె.లక్ష్మీ, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, అప్పల, రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ ఇందిరా, మాజీ ఎంపీటీసీ ఎం.రాఘవరెడ్డి, రాష్ట్ర ప్రోటోకాల్ ఇంచార్జీ పిసరి శ్రీనివాస్, బి.శివకుమార్, పాకనాటి సత్యనారాయణ, జి.వినోద్, బి.శివకుమార్, ఈ.వెంకటేష్, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, ఆనంద్‌రాఆవు, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదర్‌గూడలో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

**గండిపేట్(క్రైం మిర్రర్):** జనసం వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా హైదర్‌గూడ చౌరస్తాలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేశారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సంగీతగౌరీశంకర్‌లు పాల్గొన్నారు. అలాగే అన్ని బూత్‌లలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాశ్మీర్ భారత్‌లో భాగం అయింది అంటే అది శ్యాంప్రసాద్ త్యాగమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ కొమురయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాడెం సుధాకర్, జిల్లా అధిఇకార ప్రతినిధి రాచూరి రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయ్‌కుమార్, నల్లింగ్ రమేష్, జయానంద్‌రెడ్డి, ఆర్.జగన్, పి.వెంకట్‌రెడ్డి, జి.రాజు, సతీష్, లకన్, రాము, భరత్, విజయ్, స్వామి, శ్రీధర్‌రెడ్డి, ప్రవీణ్, జితేందర్‌సింగ్, యాదగిరిరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, సరిత, నరేష్, అనురాధ, శివరాజ్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలిచిన అన్ని కులాలకు కృతజ్ఞతలు తెలుపుతాం
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ



**చండూరు, క్రైమ్ మిర్రర్:** జూలై 7 వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిర్వహించాలని దండోరా జెండాను ఆవిష్కరించి అన్ని కులాల పెద్దలను సత్కరించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. కాస్తల గ్రామంలో ఎమ్మార్పీఎస్ సదస్సు ఆకారపు ఏసన్న మాదిగ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేసి విజయం సాధించడం జరిగింది. ఈ పోరాటానికి అన్ని కులాలు మద్దతు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి శ్రేయోభిలాషులుగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ప్రారంభించినా అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిందని అన్నారు.గుండె జబ్బుల చిన్నారుల ఉచిత ఆపరేషన్ల కోసం, ఆరోగ్యశ్రీ పథకం కోసం, వికలాంగులు వృద్ధులు వితంతువుల పెన్షన్ల కోసం ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం,మహిళలపై అత్యాచారాలను అరికట్టడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని పాలకుల మీద పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఈ ఫలితాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు.సుదీర్ఘ కాలం ప్రజల్లో ఉండి అన్ని వర్గాలకు ఉద్యమం ద్వారా సేవ చేసినందుకే మంద కృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ పురస్కారం దక్కిందని అన్నారు.ఈ అవార్డు మాదిగ జాతికి దక్కిన గౌరవమని అన్నారు.ఎస్సీ వర్గీకరణ సాధించిన నేపథ్యంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ముందుకు సాగుతామని అన్నారు. జూలై 7 వ తేదీన ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో దండోరా జెండాను ఆవిష్కరించాలని అన్నారు.ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి పెద్ద ఎత్తున వేడుకలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది గ్రామశాఖ అధ్యక్షుడు గా ఆకరపు గణేష్ మాదిగ జనరల్ సెక్రటరీ గా గంటకంపు రాజు మాదిగ,ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు కురుపాటి శంకర్ మాదిగ,చండూర్ మున్సిపల్ అధ్యక్షుడు ఇరిగి చరణ్ మాదిగ,సీనియర్ నాయకులు గంటకంపు అశోక్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు మేడి శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి, విద్యే లక్ష్యంగా ముందుకు సాగాలి




సీఐ ఆదిరెడ్డి, ఎస్సై వెంకన్న

**చండూరు, క్రైమ్ మిర్రర్:** మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, విద్యే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ఆదిరెడ్డి, ఎస్ఐ ఎన్. వెంకన్న గౌడ్ లు అన్నారు. సోమవారం నాడు చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం మరియు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. నేటి సమాజంలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటి దుష్ఫలితాలు బంగారు భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో ఆశలతో పెంచి పెద్ద చేశారని, విద్యే లక్ష్యంగా ముందుకు సాగి, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో బంగారు బాటలు వేసుకోవాలని, కుటుంబ పోషణకు సహాయకులుగా ఎదగాలని ఆశిస్తుంటారని, అటువంటి కుటుంబాల్లో నుండి వచ్చిన విద్యార్థులు తెలిసో, తెలియకో మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కావద్దని కోరారు. ప్రస్తుత సమాజంలో గంజాయి, మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా యువత వినియోగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని అన్నారు. ముందు జాగ్రత్తగా విద్యార్థులు వాటికి దూరంగా ఉండి, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. మాదకద్రవ్యాలకు, డ్రగ్స్ కు వ్యతిరేకంగా సీఐ ఆదిరెడ్డి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, అనంత చంద్రశేఖర్, గంట సత్యం, గజ్జల కృష్ణారెడ్డి, ఎస్ఐ లింగారెడ్డి, కానిస్టేబుల్లు రాంబాబు, కౌశిక్, శ్రీకాంత్, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఇన్చార్జి ప్రిన్సిపల్ కందుల కృష్ణయ్య, పులిపాటి రాధిక, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ సాధించిన అన్నెమల్ల రమేష్



**రామడుగు, క్రైమ్ మిర్రర్:** రామడుగు మండలం రుద్రారం గ్రామానికి చెందిన అన్నెమల్ల రమేష్‌కు తెలంగాణా విశ్వవిద్యాలయం, సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (హైదరాబాదు) నుంచి కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డాక్టరేట్ ప్రదానం అయ్యింది. ఆయన పీహెచ్‌డీ పరిశోధన అంశం " ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ అండ్ ఎకనామిక్ గ్రోత్ ఇన్ ఇండియా: ఎవిడెన్స్ ఫ్రం డిస్ట్రిక్ట్స్ ఆఫ్ తెలంగాణా స్టేట్".అన్నెమల్ల రమేష్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎం.కాం పూర్తి చేశారు. ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పార్ట్-టైమ్ అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. తన డాక్టరేట్ పరిశోధనను జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారు. డాక్టరేట్ పొందినందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని కలిసిన మండలం కాంగ్రెస్ నాయకులు



**రామడుగు(క్రైమ్ మిర్రర్):** చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండల కేంద్రానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) మంజూరు చేయించినందుకు చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ని మర్యాదపూర్వకంగా కలిసి బోకే ఇచ్చి శాలువతో సత్కరించన మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్. ఈ కార్యక్రమంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్, (మాజీ ఎంపీపీ) పిఏసిఎస్ కోక్కరకుంట చైర్మన్ కృష్ణారెడ్డి, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ సెల్ ఎండి ఆసిఫ్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూల్ బస్సులను ఆపిన పుల్లెంల గ్రామస్తులు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామంలోకి ప్రైవేట్ స్కూల్ బస్సులు రావొద్దని సోమవారం బస్సులను గ్రామస్తులు బస్సులను ఆపారు.ఈ కార్యక్రమంలో బొబ్బల మురళీ మనోహర్ రెడ్డి ,మందడి శంకర్ రెడ్డి ,సీత యాదయ్య ,పిన్నింటి నరేందర్ రెడ్డి ,గోపిడి వెంకట్ రెడ్డి ,పాలకూరి సత్తయ్య ,పాలకూరి రాములు ,మందడి వెంకట్ రెడ్డి ,చెడుబుద్ది ఉషయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అవినీతికి అడ్డాగా మారిన తాండూరు బల్దియా..!

- గతంలో పనులు చేయకుండానే బిల్లులు..!
- మున్సిపల్ కమిషనర్, అధికారుల పై కేసునమోదు...!
- కార్మికుల పేరుతో రూ. 50 లక్షల్లో భారీ కుంభకోణం...!
- విజిలెన్స్ దాడులు జరిగే అవకాశం..?

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తాండూరు మున్సిపాలిటీ అవినీతికి కేరాఫ్ అడ్డాగా మారిపోయింది. గతంలో పనులు చేయకుండానే చేసినట్లు రాసుకుని పెద్ద ఎత్తున నిధులను దోచుకున్నారు.ప్రస్తుతం ఏకంగా కార్మికుల సొమ్ముకే ఎసరుపెట్టేశారు. మున్సిపల్ స్పెషల్ అధికారి, అధికారులు కలిసి కార్మికుల పేరుతో భారీ కుంభకోణం చేశారని విమర్శలు వస్తున్నాయి. జిల్లా అడిషనల్ కలెక్టర్ అనుమతి తీసుకుని మున్సిపాలిటీలో టెండర్లు లేకుండా మెటీరియల్ కొనుగోలు చేశారు. ఏకంగా రూ. 50 లక్షలతో మెటీరియల్ ను కొనుగోలు చేయడంతో భారీ కుంభకోణం జరిగిందనే అనుమానాలకు దారి తీసింది. ఈ బాగోతం అంతా స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి తెలియకుండానే ఈ వ్యవహారం జరగడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. దీన్ని బట్టి చూస్తే తాండూరు మున్సిపల్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందనే అర్థమవుతోంది.

**నాడు పనులు చేయకుండానే బిల్లులు..!**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2వ దశ పట్టణ ప్రగతి పథకంలో భారీ కుంభకోణం జరిగిందని మాజీ కౌన్సిలర్ వర్ల శ్రీనివాస్ రెడ్డి ఏసీబీ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. 2వ దశ పట్టణ ప్రగతి పథకంలో డీఈ యూసుఫ్ ఆదేశాల మేరకు, 20 గంటల పాటు ఇటాచి ప్రొక్లైనర్ను ఉపయోగించి చిలకవాగులో మిగిలిన పనులను పూర్తి చేశారు. వారు తప్పుడు బిల్లులు సృష్టించి, 144 గంటలు ఉపయోగించినట్లు చూపిస్తూ రూ.5 లక్షలు క్లైయిమ్ చేశారని విచారణలో తేలింది. పనులు చేయకుండానే చేసినట్లు రాసుకుని పెద్ద ఎత్తున నిధులను దోచుకున్నారని తేలింది. కమిషనర్ కంకటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మొహమ్మద్ యూనస్, అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల మహేష్ లు ఒకరితో ఒకరు కుమ్మక్కయ్యారు, తాండూర్ మున్సిపాలిటీ కింద చేయని పనులకు తప్పుడు బిల్లులు క్లైయిమ్ చేసుకున్నారని తేలింది. తప్పుడు బిల్లులు పెట్టి మున్సిపాలిటి నుంచి సుమారు రూ.కోటి వరకు నిధులు దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. త్వరలో నిందితుల పై ఏసీబీ అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**ఇప్పుడు కార్మికుల పేరుతో కుంభకోణం..!**

తాండూరు మున్సిపల్ లో పనిచేస్తున్న సుమారు 250 మంది పారిశుద్ధ్య కార్మికులకు ప్రతిఏటా అలవెన్స్ మెటీరియల్ కింద సలికెలు, చెప్పులు, బెల్లం, కొబ్బరి నూనె, సబ్బులతో పాటు తదితర సామాగ్రిని పంచుతారు. మెటీరియల్ కొనుగోలు కోసం ప్రతి ఏటా రూ. 10 నుంచి 15 లక్షల వరకు ఖర్చు చేశారు. అది కూడా ఆనవాయితీ టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తారు. అయితే ఈ సారి




మెటీరియల్ కొనుగోలు కోసం రూ. 40 లక్షల ప్రతిపాదన తీసుకవస్తే అందరు వ్యతిరేకించారు. గతంలో తిరస్కరించిన రూ. 40 లక్షలతో కాకుండా ఏకంగా రూ. 50 లక్షలతో మెటీరియల్ను కొనుగోలు చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ భాగోతం అంతా స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి తెలియకుండానే జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ కుమార్ అనుమతితో చేసినట్లు సమాచారం. కార్మికుల పేరు అడ్డం పెట్టుకొని రూ. 50 లక్షల మెటీరియల్ కొనుగోలు భారీ కుంభకోణం జరిగిందని విమర్శలు వస్తున్నాయి.

**విజిలెన్స్ దాడులు జరిగే అవకాశం..!**

మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవినీతి పై వర్ల శ్రీనివాస్ రెడ్డి ఏసీబీ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఏసీబీ, విజిలెన్స్ అధికారులు విచారణలో అవినీతి బాగోతం బయటపడింది. అయితే మున్సిపాలిటీ అధికారులు ఎమ్మెల్యేకు తెలువకుండానే రూ. 50 లక్షలతో మెటీరియల్ కొనుగోలు చేయడంతో కాంగ్రెస్ నాయకులు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది.మున్సిపాలిటీలో జరిగిన అవినీతి గురించి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ లకు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. దీంతో మళ్లీ తాండూరు మున్సిపల్ కార్యాలయం పై ఏ రోజు ఏ క్షణమైనా విజిలెన్స్ దాడులు జరిగే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ లు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారో వేచి చూడాల్సిందేనని పలువురు అనుకుంటున్నారు.నిన్న మొన్నటిదాకా పట్టణానికే పరిమితమైన అవినీతి బాగోతం మళ్లీ ఉన్నతాధికారులకు తెలుస్తుందేమోనని మున్సిపల్ శాఖ అధికారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఏదేమైనప్పటికీ సంబంధిత అధికారులు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అవినీతి పై విచారణ జరిపి నిజానిజాల నిగ్గు తేలుస్తారో లేదో వేచి చూడాలని పట్టణ ప్రజలు పలువురు గుసగుసలాడుతున్నారు.



## ప్రభుత్వ బడికి పెయింటింగ్ వేయించిన మండల పార్టీ అధ్యక్షుడు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఉడతలపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం తన సొంత ఖర్చులతో స్కూల్ కి పెయింటింగ్ వేయించారు. అదేవిధంగా మరో దాత స్కూల్ విద్యార్థులకు నోటి పుస్తకాలను కట్ట అలివేలు యాదగిరి అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఉట్కూరి సుధాకర్ రెడ్డి హాజరై విద్యార్థులకు నోటి పుస్తకాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉడతలపల్లి స్కూల్ హెచ్ఎం సంగీత, టీచర్ రాజేష్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుషిపాక శంకర్ మరియు స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సర్కారి బడుల్లో..విద్యార్థుల సందడి

- బడిబాట'కు అనూహ్య స్పందన
- పెరుగుతున్న అడ్మిషన్లు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అన్ని హంగులు సమకూరుతుండడంతో తల్లిదండ్రులు కూడా విద్యార్థును సర్కారు బడుల్లో చేర్పించడానికి ఆసక్తి చూపుతున్నారు. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో ఆటలాడుతూ సరదాగా గడుపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు తిరిగి ప్రారంభమైన తర్వాత, విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలకు హాజరవుతున్నారు. చాలా పాఠశాలల్లో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారింది. విద్యార్థులు ఆటలు ఆడుతూ, స్నేహితులతో కలిసి సరదాగా గడుపుతూ పాఠశాల జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. ఉపాధ్యాయులు ఆటలు ఆడించడం, యోగా చేయించడం, పాటలు పాడించడం, వంటివి నేర్పిస్తు పాఠశాలకు హాజరయ్యేలా చూస్తున్నారు. తమదైన స్వేచ్ఛా ప్రపంచంలో రెక్కలొచ్చిన పక్షుల్లా విద్యార్థులను విహరించేలా ఉపాధ్యాయులు చేయడం చాలా హర్షించదగ్గ విషయమని విద్యార్థులు తల్లిదండ్రులు భావిస్తున్నారు. పిల్లలపై మానసిక ఒత్తిడిని తగ్గించేలా, మనో వికాసానికి తోడ్పడేలా ఉపాధ్యాయులు ఆటలు ఆడించడం,యోగా చేయించడం, పాటలు పాడించడం వంటివి నేర్పిస్తున్నారు.



# 2వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

- మహాసభల పోస్టర్ ఆవిష్కరణ
- డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్....!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** పట్టణ కేంద్రంలో సోమవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో 2 వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భువనేశ్వర్ మాట్లాడుతూ... దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జులై 7,8 న వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భూమేశ్వర్ పిలుపునిచ్చారు. అనంతరం సభకు 2వ మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మోనుగురు హన్మంత్,ఆరెల్లి జీవన్, దువాస లక్ష్మీనారాయణ, , మోతే గంగ భవాని, బుధవ్వ,జువ్వ అనురాధ,కొండా రాజయ్య, ప్రభాకర్, గంగానార్సయ్య, ప్రవీణ్, లావణ్య, లక్ష్మి. స్వప్న, ప్రజా నాట్యమండలి అధ్యక్షులు బొల్లె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.





## భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా ఆయనకు ఘన నివాళులు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చెవుల మధ్య శేఖర్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కట్ట మహేష్, సింహాచలం సత్యం. ముసలి కొమురయ్య , మండల ఉపాధ్యక్షులు. కట్ట క్రాంతి, మండల ప్రధాన కార్యదర్శులు. లక్కాకుల వెంకటేష్, దూస ప్రశాంత్, ముత్యాల స్వామి,మండల కార్యదర్శిలు. సిద్దుల రాజేష్ , మండల కోశాధికారి. భీమ జలపతి, పట్టణ అధ్యక్షులు. సంగం కళ్యాణ్, దళిత మోర్చా అధ్యక్షులు. గుంటుకుల జగదీష్, యువ మోర్చా అధ్యక్షులు. మారం గణేష్ , ఓబీసీ మోర్చా అధ్యక్షులు. వనపర్తి రాజేందర్, మండల ఐటీసీలు కన్వీనర్. ఎదలాపురం సాయికుమార్ .బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...!

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...!
- నవాబ్ పేటలో రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వ్యవసాయ అధికారుల సూచనలతో రైతులు అధిక దిగుబడులు సాధించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని రైతువేదికలో మండల వ్యవసాయాధికారి జ్యోతి ఆధ్వర్యంలో కంది విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేసి మాట్లాడారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందు కోసం కృతనిశ్చయంతో పని చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ప్రజాపాలన కొనసాగుతుందన్నారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసినట్టు తెలిపారు.మండలాల్లో రైతులు విత్తన స్వయం సమృద్ధి సాధించే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ రాథోడ్ గీత సింగ్,మండల ప్రత్యేక అధికారి మాధవ రెడ్డి,తహసీల్దార్ బుచ్చయ్య,ఎంపివో విజయ్ కుమార్,వైస్ చైర్మన్ బల్వంత్ రెడ్డి,డైరెక్టర్స్ నర్సింహా రెడ్డి,ఖదీర్,మాజీ ఎంపిటిసి ఏక్బాల్,నాయకులు నాగిరెడ్డి,ప్రభాకర్,ఏవోలు రమాదేవి,ఆదిల్,పవన్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి

- కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు.
- ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ డిమాండ్....!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన కోర్టు కు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు. 2022 ఆగస్టు 3న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన సందర్భంగా జాతీయ రహదారు దిగ్బందాంలో భాగంగా కరీంనగర్ ప్రధాన రహదారి మల్యాల ఎక్స్ రోడ్ వద్ద దిబ్బంధం చేయడం జరిగింది. దిగ్బంధం చేస్తున్న సమయంలో మల్యాల పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. ఏ1 మీసాల సాయిలు, ఏ 2 నక్క సతీష్, ఏ 3 సురుగు శ్రీనివాస్ ఏ4 బొల్లె అనిల్, ఏ5 నలవాల వినోద్, ఏ6 బెజ్జంకి శ్రీనివాస్, ఏ7 దొనకొండ నరేష్, ఏ 8 కట్కూరి కరుణాకర్ లపై కేసు నమోదు అయ్యాయి. ఈ కేసుల నేపథ్యంలో సోమవారం స్థానిక కోర్టుకు హాజరయ్యారు. ఈ నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ




నాయకత్వంలో సుదీర్ఘకాలం పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని, న్యాయబద్ధమైన మా పోరాటాన్ని అణచి వేయడానికై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఉద్యమాన్ని ఆపే విధంగా ప్రయత్నించారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపైన పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# సర్వే నెంబర్ 80 లో గుడిసెలు వేసుకున్న 150 మంది పేదలకు తక్షణం పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య

**భూధాన్ పోచంపల్లి, (క్రైమ్ మిర్రర్):** జలాల్ పూర్ గ్రామంలోని సర్వే నెంబరు 80 లోని 12 ఎకరాల భూమిలో గుడిసెలు వేసుకున్న 150 మంది పేదలకు తక్షణం పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భూధాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలో ఇండ్లు లేని పేదలు ఒకే ఇంట్లో ఉన్న రెండు మూడు కుటుంబాలకు సంబంధించిన వారందరూ కలిసి సర్వే నెంబరు 80 లో గుడిసెలు వేసుకుంటున్న వారికి మద్దతుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జి. నాగయ్య జిల్లా, మండల నాయకత్వంతో కలిసి గుడిస కేంద్రాన్ని సందర్శించి నారు. అనంతరం నిర్వహించిన సభలో నాగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది ఇల్లు ఇళ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో ఒక్కరికి కూడా సెంటు భూమి ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మిగులు భూములు 10 లక్షలకు ఎకరాలకు పైగా ఉన్నదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని వారందరికీ ఇంటి స్థలము, సాగు భూమికి రెండు ఎకరాలు చొప్పున పంపిణీ చేయడానికి అవకాశం ఉందని తెలియజేశారు. అనేక హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీసం మానవుడు జీవించడానికి గాలి, నీరు, కూడు, గుడ్డతో పాటు నిలువ నీడ కోసం ఇంటి స్థలము అవసరమని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న లక్షలాది మంది పేదలకు ఇంకా నిలువ నీడ లేకపోవడం చాలా ధారణమని ఆవేదన వెలిబుచ్చారు. కార్పొరేట్ శక్తులకు పెద్ద పెద్ద బడా పెట్టుబడిదారులకు వందలాది ఎకరాలలో భవనాలు ఉంటున్నాయని పేదోడికి మాత్రం పూరి గుడిసె కూడా లేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జలాల్ పూర్ గ్రామం పాటు రాష్ట్రవ్యాప్తంగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ప్రతి ఒక్కరికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని నాగయ్య హెచ్చరించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా మాట్లాడుతూ జలాల్ పూర్ గ్రామంలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టా సర్టిఫికెట్లు తక్షణమే ఇవ్వాలని, వారందరికీ పట్టాలు ఇవ్వడానికి స్థానిక







శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ , స్థానిక అధికారులు చొరవ చూపాలని కోరారు. పట్టా సర్టిఫికెట్ల కోసం ఈ నెల 25న పోచంపల్లి తశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాలు గుడిసె వాసులతో పాటు మద్దతు దారులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, బి.ఆర్.ఎస్ నాయకులు గోరేటి ప్రదీప్ రెడ్డి, పాలకుర్ల ఆగయ్య పాల్గొని మాట్లాడగా ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భాస్కర్, కృష్ణ, నరసింహ, పరమేష్, బాలయ్య, రంగయ్య, బాలరాజు, నరసింహ పాటు వందలాదిమంది గుడిసె వాసులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఖమ్మం మేర యువ భారత్, అధ్వర్యంలో జాగృతి యూత్ అసోసియేషన్ మరియు హ్యూమన్ రైట్స్ కన్జర్వేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, వారు ఖమ్మం, రఘునాధపాలెం మండలం తెలంగాణ బీసీ వెల్ఫేర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా యోగ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెరువు మాదారం మరియు దానివాయిగూడెం బీసీ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్స్ గ్రేట్ వన్ డి.శ్రావణి, జి.నాగమణి, వారు మాట్లాడుతూ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని సరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదన చేశారనీ, ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారనీ, యోగా అనేది మానవులకు మంచే కలుగజేస్తుందని, యోగ ప్రతిరోజు చేయడం వలన జీర్ణ వ్యవస్థ రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుందని సకల రోగాలకు బెడ్ పెడుతుందని అన్నారు. అనంతరం హ్యూమన్ రైట్స్ ఎస్.గణేష్ మాట్లాడుతూ మానవ హక్కులను ఉల్లంఘన చెస్తే ఎంతటి వారినైనా చట్టపరంగా శిక్షించవచ్చని అన్నారు. మా సంస్థ ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా పనిచేస్తుందని అన్నారు. మీ పెద్దలకు ఎటువంటి సమస్యలు ఉన్నా ఆ సమస్యపై అవగాహన కల్పించి వారి హక్కును వినియోగించుకునే విధంగా సంబంధిత అధికారికి సమన్వయపరిచి న్యాయం జరిగే వరకూ మీ తరపున పోరాడుతామని అన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే మంచి మార్పులు సంపాదించుకుంటూ మంచి అలవాట్లకు నేర్చుకుంటు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తన చుట్టూ ఉన్నవారికి మంచి చేసే గుణం కలిగి వుండాలి అని అన్నారు. ఈ






కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులు యోగ హాసనలు ప్రదర్శన చేశారు. మరియు కొంతమంది విద్యార్థులు స్పీచ్ కాంపిటీషన్లో పాల్గొన్నారు. స్పీచ్ కాంపిటీషన్ మరియు యోగాసనాలలో విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ అకౌంట్స్ మరియు ప్రోగ్రామ్స్ ఆఫీసర్ కే.భానుచందర్, అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వండి

**జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో40 లక్షల మంది ఉన్న యాదవ కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం. జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపుమేరకు గొల్ల కురుమలకు మంత్రి పదవితో పాటు 3 ఎమ్మెల్సీలు 6 కార్పొరేషన్ పదవులు కేటాయించాలని,పీసీసీలో సమూచితస్థానం కల్పించాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవ గొల్ల కురుమలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని నామినేటెడ్ పదవులలో గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు.తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నా యొక్క పిలుపుమేరకు చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి యాదవ కుల బాంధవులు ఈ నిరసన కార్యక్రమానికి విచ్చేసిన




ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండలం నుండి వెళ్లిన యాదవులు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మార్గం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర సాని సతీష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ 72 వ వర్ధంతి

**వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు**

**కూకట్ పల్లి, జూన్ 23 (క్రైమ్ మిర్రర్) :** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. భారతీయ జన సాంగ్ స్థాపించడంలో శ్యాం ప్రకాష్ ముఖర్జీ ప్రముఖ పాత్ర పోషించారు. శ్యాంప్రకాశ్ ముఖర్జీ ఒకే దేశం ఒకే చట్టం ఉండాలి, బహుభార్యత్వం ఉండకూడదు అందరికి ఒకే న్యాయం ఉండాలని ఎన్నో పోరాటాలు చేశారు. వారి



వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం నుండి జయంతి వరకు ప్రతిరోజు కూడా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని బిజెపి పార్టీ ఆదేశాల మేరకు 121 కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాజీ అధ్యక్షులు ఏసీరెడ్డి, భూపాల్ రెడ్డి, గంగుల రాజిరెడ్డి, నరేష్, సంపత్ కుమార్, సంధ్య, కవిత, అరుణ, రజిని, రవి కుమార్ యాదవ్, లోకేష్, కామరాజు, సాయిబాబా, శ్రీశైలం, ఓంకారు, నరేష్, ఇబ్రాయిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## నిత్యం ప్రజలసేవలో రాయల్ యూత్ చౌటుప్పల్

**చౌటుప్పల్, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రత్ననగర్ కి చెందిన ఎస్ డి షబ్బీర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని చౌటుప్పల్ బంగారిగడ్డలోని రాయల్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూ. ఆర్థిక సహాయం సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్బంగా రాయల్ యూత్ అధ్యక్షులు మహ్మద్ యునుస్ మాట్లాడుతూ..పేద మైనార్టీ వర్గానికి చెందిన ఎస్ డి షబ్బీర్ ఆటో నడుపుతూ జీవనం కోనసాగిస్తూనట్లు తెలిపారు.అనారోగ్య సమస్యతో బాధపడుతున్న కారణంగా అతని అండనిలిచినందుకు రాయల్ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో పేదవాళ్ళకి ఇలాంటి ఇబ్బంది ఉన్న మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సమీరుద్దీన్, మహ్మద్ ఇమ్రాన్, సయ్యద్ అమీరుద్దీన్, మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ హాషమ్ ఖురేషి,మహ్మద్ ఫర్దిన్,మహ్మద్ జానీ,మహ్మద్ అక్బర్, మహ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన

**వనస్థలిపురం, క్రైమ్ మిర్రర్ :** బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్.కే.డి నగర్ లో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పనుల ప్రారంభానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెండు రోజుల్లో డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నాం. ఇందులో భాగంగా ముందు జాగ్రత్త చర్యగా డ్రైనేజ్ పైపులను డంపింగ్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరివెన్నెల, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు మరియు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు. కాలనీలో పురోగమిస్తున్న అభివృద్ధి పనుల పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.







## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...!

**నవాబు పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్...!**

**ఆదర్శ పాఠశాలలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన వారోత్సవాలు...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నవాబ్ పేట్ ఎస్సై అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో యాంటీ డ్రగ్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా జరిగిన కార్యక్రమం నిర్వహించి పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ కే.ఎన్ కృష్ణ కుమార్ తో కలిసి ఎస్సై అరుణ్ కుమార్ మొక్కలు నేటి మాట్లాడారు.విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలన్నారు.జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు.విద్యార్థులను చైతన్యవంతుల్ని చేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గంజాయి,డ్రగ్స్ సరఫరా,విక్రయం,సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా బోధ రాజమల్లు



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన బోధ రాజమల్లు నియమితులయ్యారు ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన బోధ రాజమల్లు మాట్లాడుతూ మారు మూల గ్రామంలో ఉండే తనని గుర్తించి తనపై నమ్మకంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా నియమించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గారికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపిన ఆయన తనపై రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గారు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాని త్వరలో రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.

# సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి దోహదపడతాయి

**పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**కూకట్ పల్లి, జూన్ 23 (క్రైమ్ మిర్రర్) :** కాలనీలో అభివృద్ధి చెందాలంటే సంక్షేమ సంఘాలు ఎంతో దోహదపడతాయని పిఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ జయశంకర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పిఏసి చైర్మన్, ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పత్తే మహేష్, నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వారిని అభినందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జయశంకర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని, ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని



వారికి హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాలో అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడి, ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. జయశంకర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, జయశంకర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి నిరు పేదలకు ఓ వరం

**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందచేసిన బండి రమేష్**

**కూకట్ పల్లి, జూన్ 23 (క్రైమ్ మిర్రర్) :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం అని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి చెందిన నసీం ఫర్ దోస్త్ భార్య హైదర్ షరీఫ్ కి రూ. 60,000 వేలు, మూసాపేట్ కి చెందిన సీ హెచ్. ఉమా మహేష్ తండ్రి త్రిమూర్తి కి రూ. 50,000 వేలు, ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన అయేషా నయీమ్ భార్య ఖజానాయిముద్దీన్ కి రూ. 60,000 వేలు, ఫతేనగర్ డివిజన్లోని ఈ. ఇంద్రాణి కి రూ. 60,000 వేలు, బాలానగర్ డివిజన్లోని పర్విన్ జహాన్ భార్య కాజా నసీర్ అహ్మద్ కి రూ.30,000 వేల చెక్కులు మంజూరైనవి. టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తు చేసుకోగ 2,60,000/- రూపాయలు మంజూరు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, ఆయాజ్, అస్లాం, హమీద్, రాజ్ పటేల్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే ఎంతటి వారైనా సహించేది లేదు

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, జూన్ 23 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తత్రయ కాలనీ లో రూ. 18 లక్షల అంచనా వ్యయంతో, పాపమ్మ కాలనీ లో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, జగదీష్, అశోక్, రామకృష్ణ, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత అమలు అయిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలి

**ప్రభుత్వనికి డిమాండ్ చేసినా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం...!**

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** బీసీల టార్గెట్ 2028 లో రాజ్యాధికారానికి బీసీలు కంకణ బద్ధులై సింహాలై గర్జించాలి ఆ గర్జనకు 2028 మహా బీసీ తెలంగాణ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలి అదే మన ధ్యేయం అదే మన సిద్ధాంతం దానికోసం బీసీలు ఎంతటి త్యాగానికైనా పులిలా గర్జించాలి పులిలా గాండ్రించాలి బీసీలరా మన హక్కుల సాధన కోసం చిరుత పులిలా పరిగెత్తాలి బీసీల శత్రువును ఢీకొట్టాలి బీసీల రాజ్యాధికారం కొరకై బాహుబలి లా యుద్ధం చేయాలి బీసీల రాజ్యం కోసం ప్రతి బీసీ ఉక్కు పిడికిలి బిగించి నినాదించాలి మా ధ్యేయం మా పోరాటం మా ఆరాటం మా చైతన్యం మా ఆయుధం మా ఆక్రందన మా ఆలోచన మా ధైర్యం మా సాహసం మా యొక్క హక్కు బీసీ తెలంగాణ ముఖ్యమంత్రి కావడానికి కోసమే అని నిరాదించాలి నిలదీయాలి బీసీ సమాజాన్ని మేల్కొల్పాలి ఇతరులను కలుపుకపోవాలి సత్యం. ధర్మం. న్యాయం.. కోసం బీసీల దండయాత్ర మేమెంతో మాకంత అనే నినాదంతో ప్రయాణించాలి మన చట్టబద్ధమైన హక్కులను రక్షించుకోవాలి.

## గౌతమ్ నగర్ డివిజన్‌లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**వర్ష కాలం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: సునీత రామ్ యాదవ్**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** గౌతంనగర్ డివిజన్ పరిధిలోని రాజా శ్రీనివాస నగర్ కాలనీలో వర్షాకాల ముందస్తు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాని నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. జ్యోతి నగర్ నుండి వచ్చు మురుగునీటి కాలువ పరివాహక ప్రాంతంను వెంట చెత్తాచెదారం మట్టి కుప్పలు ఇసుకమేటలు ప్లాస్టిక్ తదితరులు పెద్దనాలయందు వెళ్లకుండా ముందస్తుగానే ఈరోజు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి తొలగించుట జరిగినది. అందుకు డివిజన్ ప్రజలు రోడ్లపైన మురుగునీటి కాలువలలో పెద్దనాళాలు ప్లాస్టిక్ సంబంధించిన చెత్తాచెదారము వేయొద్దని ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాలని కోరినారు. విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాలు రోడ్లపైన చెత్త వేసినచో అవి వర్షానికి నాలా లోకి వెళుతాయని పైనుండి వచ్చే వరదకు కింది ప్రాంతాలు మొత్తము జలమయం అవుతాయని ప్రజలు ఇబ్బందులు పడతారని దయచేసి వార్డు ప్రజలను కోరుకునేది ప్రతి ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసినారు. కార్యక్రమంలో ప్రధాన రహదారి బవార్చి హోటల్ నుండి పవన్ మోటార్స్ తదితర ప్రాంతాలలో కార్యక్రమాలు చేపట్టి నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పారిశుధ్యం మెరుగుపడుతుందని అందుకు కమిషనర్ జిహెచ్ఎంసి ఆర్ వి కర్ణన్ డిప్యూటీ కమిషనర్ జి రాజుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మేకల రాము యాదవ్ టిఆర్ఎస్ నాయకులు , చింత శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్ జి నర్సింగ్ రావు అలీ నవాజ్ చిట్టిబాబు ప్రభాకర్ స్వప్న భాగ్యరేఖ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆగిపోయే శ్వాసకు రక్తదానంతో ఊపిరి పోద్దాం

**అంకుర హాస్పిటల్స్ సీఈఓ డా. ఉన్నం కృష్ణ ప్రసాద్, అంకుర హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డా. సిహెచ్ రాకేష్**

**హైదరాబాద్ ఆయు పొండేషన్, ఖమ్మం విజయ శ్రీ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఖమ్మం అంకుర హాస్పిటల్స్ లో రక్తదాన శిబిరం గ్రాండ్ సక్సెస్..**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) జూన్ 23:** రక్తదానం చేసి ఆగిపోయే శ్వాసకు ఊపిరి పోద్దామని ప్రాణాన్ని నిలబెట్టే రక్త దానం కన్నా గొప్పది మరొకటి లేదని అంకుర హాస్పిటల్ సీఈవో డా. కృష్ణ ప్రసాద్ ఉన్నం అంకుర హాస్పిటల్స్ ఖమ్మం డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ రాకేష్ అన్నారు. సోమవారం ఖమ్మం లోని అంకుర హాస్పిటల్స్ లో హైదరాబాదులోని ఆయు ఫౌండేషన్ మరియు ఖమ్మంలోని విజయ శ్రీ బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో ఖమ్మంలో అంకుర హాస్పిటల్స్ లో మెగా రక్తదాన వైద్య శిబిరం నిర్వహించారు. ఆయు పౌండేషన్ ఆధ్వర్యంలో అంకుర హాస్పిటల్స్ లో జరిగిన ఈ కార్యక్రమానికి యువత భారీ సంఖ్యలో స్పందించి తమ సేవాభావాన్ని చాటుకుని రక్తదానం చేశారు. అంకుర హాస్పిటల్ సీఈవో కృష్ణ ప్రసాద్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ రాకేష్ మాట్లాడుతూ... రక్తదానం పుణ్య కర్మ, ప్రతి చుక్కకు ప్రాణం పోసే శక్తి ఉందని వారు తెలిపారు. అంకుర హాస్పిటల్స్ లో అత్యధిక వైద్య సేవలతో పాటు సేవా భావంతో కూడిన రక్తదాన శిబిరం లాంటి విలువైన సేవ కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి రక్తం అవసరం ఉన్నవారిని ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు కృషి చేయాలన్నారు.

**రక్తదాన శిబిరానికి యువత నుండి స్పందన...**

సోమవారం ఆయు పౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఖమ్మం అంకుర హాస్పిటల్స్ నిర్వహించిన రక్తదాన శిబిరానికి యువత నుండి మంచి స్పందన లభించింది. పలు ప్రాంతాలకు చెందిన



యువత స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. అంకుర హాస్పిటల్స్ నిర్వహించే ప్రతి ప్రజా ప్రయోజన కార్యక్రమంలో తాము భాగస్వాము లమై కలిసి పనిచేస్తామని యువత తెలిపారు. హైదరాబాద్ ఆయు పౌండేషన్ ఆధ్వర్యంలో అంకుర హాస్పిటల్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో అంకుర హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ జోత్స్న, డాక్టర్ సింధు, డాక్టర్ అపర్ణ, డాక్టర్ కల్పన, డాక్టర్ జాకీర్, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ శ్వేత, అంకుర హాస్పిటల్స్ మేనేజర్ కందిమళ్ల రామారావు, నాగండ్ల అన్వేష్, యువం పౌండేషన్ ప్రధాన కార్యదర్శి కుక్కల రాజా, యువం పౌండేషన్ బాధ్యులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ధర్నా

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి సొంత నియోజకవర్గం పాలేరులో ఇందిరమ్మ ఇల్లు అర్హులకి దక్కలేదని ఆందోళనలో జరుగుతున్నాయి. కూసుమంచి నేలకొండపల్లి మండలంలో పలు గ్రామాలలో అనరు కేటాయించారని ఆందోళనలు నిర్వహించగా నిన్న తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో అనర్హులకి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి అర్హులకు అన్యాయం చేశారని ఇల్లా ఎంపికలో ఇందిరమ్మ కమిటీలను పూర్తిగా రద్దు చేయాలని చేయాలని ఖమ్మం -వరంగల్ హైవేపై బాయతలో ధర్నా నిర్వహించారు.



## రైతు సదస్సు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 23 :** రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలోని వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా 9000 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం సచివాలయం వద్ద నిర్వహించే రైతు సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలో ని రైతు వేదికల నుండి రైతులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు సదస్సులు ప్రత్యక్షంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మంగళవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం




నాలుగు గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలన్నారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అయినదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రైతు వేదిక వద్ద పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద హాజరైన రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# పోలీస్ వృత్తి నైపుణ్యాల పైన డ్యూటీ మీట్ –ఎస్పి శరత్ చంద్ర పవార్.



**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** కేసుల దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, నేర పరిశోధన ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీం లాంటి అంశాలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఫోకస్ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది, పోలీసు వృత్తి నైపుణ్యాలపైన ఎస్పీ జిల్లా స్థాయి డ్యూటీ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసులు విధి నిర్వహణలో కేసుల దర్యాప్తు, నేర పరిశోధనలో మెలుకువలు ఎంతో దోహదపడతాయన్నారు. మనం నిర్వహించే విధుల పట్ల మెలుకువలు పెంపొందించుకోవాలన్నారు. ఈ జిల్లా స్థాయిలో నిర్వహించే కేసుల దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, నేర పరిశోధనలో ఫోటోగ్రఫీ, విడియో గ్రఫి, డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీం, లాంటి అంశాలలో పట్టు సాధించి జిల్లా స్థాయి నుంచి జాతీయస్థాయిలో ఎంపిక కావాలని అన్నారు. ఈ డ్యూటీ మీట్ ఉద్దేశ్యం పోలీసు అధికారులు, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, వాటి వినియోగాన్ని ప్రోత్సహించడమని, ఇందులో గెలుపొందిన వారిని రేంజ్ మీట్ కి పంపడం జరుగుతుందన్నారు. తదుపరి స్టేట్ మీట్ కి, అనంతరం నేషనల్ మీట్ కి పంపడం జరుగుతున్నారు. అక్కడ గెలుపొందిన వారికి నగదు బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, శ్రీను, సంతోష్ ఆర్ఎస్ఐ కల్యాణ్ రాజ్, సాయి రామ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కలిగించిన ఎస్సై చిర్ర సతీష్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,రాబోవు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్సై సూచించారు.ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, పోలీస్ కానిస్టేబులు లక్ష్మణ్, శ్రీనివాస్. జెడ్ పి హెచ్ ఎస్ చిల్వకోడూర్ హెడ్మాస్టర్ లక్ష్మీబాయి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.
పదవ తరగతి అర్హతతోనే డ్రోన్ శిక్షణ

## గ్రామీణ ప్రాంత యువతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

- మహిళా ప్రాంగణాధికారిణి శ్రీమతి వేల్పుల విజేత

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ప్రస్తుత సమాజంలో డ్రోన్ శిక్షణకు ఉన్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని స్థానిక మహిళల కోరిక మేరకు పదవ తరగతి అర్హతతోనే డ్రోన్ శిక్షణ ను మహిళా ప్రాంగణంలో ఇస్తున్నామని జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియ చేసినారు. రాబోయే పంట కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పొలంలో విత్తనాలు వేయుటకు, పురుగుమందులు పిచికారి చేయుటకు నేటి ఆధునిక సమాజంలో డ్రోన్ పరికరాలను విరివిగా, విసృత్తంగా ఉపయోగిస్తున్న సంగతి మనందరికీ విధితమే . కావున పదో తరగతి చదువుకున్న మహిళలు ఇట్టి డ్రోన్ శిక్షణకు ను ఉపయోగించుకొని రాబోయే కాలంలో వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవకాశాలు విరివిగా ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు. గ్రామీణ / పట్టణ ప్రాంత డ్వాక్రా గ్రూపులలో ఉన్న మహిళలు ఇట్టి శిక్షణను తీసుకుంటే వారికి, శిక్షణ ను అందించి డ్రోన్ పరికరాన్ని కూడా సబ్సిడీలో అందిస్తామని తెలియజేశారు. కావున ఆసక్తి ఉన్న పదవ తరగతి పూర్తి చేసిన మహిళలందరూ స్థానిక మహిళా ప్రాంగణం టేకులపల్లి నందు దినము 24.6. 2025 నుండి 28. 6.2025 వరకు తమ దరఖాస్తులు అందించాలని తెలియజేసినారు. ఏమైనా సందేహాలు ఉంటే 7660022512 నెంబర్ లో సంప్రదించాలని కోరినారు



# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి





**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం రామన్న పేట ఎంఎల్ఎస్సి ఆధ్వర్యంలో గుండాల మండలం కేజీబీవీ పాఠశాల విద్యార్థులతో పారా లీగల్ వాలంటీర్లు కురిమేటి యాదయ్య, కానుగంటి శ్రీశైలం,ఎండి మౌలానా లు కలిసి పిల్లలకు పాఠశాల స్టాఫ్ కు ఉచిత న్యాయ సేవా సలహాలు కొరకు టోల్ ఫ్రీ 15100,ఇతర నెంబర్ల 1098, 108, 102,111,100,181, తదితర నంబర్ల గురించి అవగాహన కల్పించటం , మధ్యలో చదువు మానేసిన విద్యార్థులు నిర్మూలన,చైల్డ్ మ్యారేజ్ ను నిరోధించడం, బాలల హక్కులు, చెడు వ్యసనాలు అగు సెల్ ఫోన్ వాడటం తదితర అంశాలపై కూడా అవగాహణ కల్పించారు. ఉపాద్యాయులు విద్యార్థులు కూడా తమ అభిప్రాయాలను కోతుల బెడద వల్ల భయ బ్రా%శీ%తులకు గురి అగుచున్నామని, సోలార్ ఫెన్సింగ్ వేయించాలని ,ఇన్చార్జి ఎస్ ఓ ఉన్నారు, ఫుల్ టైం ఎస్ ఓ సభాముఖంగా విన్నవి%శీ%చు కొన్నారు. అనంతరం మధ్యాన్న భోజనం పరిశీలించి మౌళిక వసతుల ఏర్పాట్లు, పరిశుభ్రత పరిశీలించనైనది . 262 మంది విద్యార్థినీ లు, ఉపాధ్యాయ సిబ్బంది - 08, నాన్ టీచింగ్ స్టాఫ్ - 11 మంది, పాల్గొన్నారు.

## పాఠశాలకు వెళ్లే దారిలో గుంతలు పూడ్చివేత

**వాజేడు, జూన్ 23, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లే దారి గుంతలు పడి బురదమయంగ మారి విద్యార్థులకు ఆటంకంగా ఉండడంతో వాజేడు గ్రామస్తులు, పోలీసుల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టి గుంతలు పడి బురదమయంగా ఉన్న దారిపై కంకర(చిప్స్) పోసి చదును చేశారు. అదేవిధంగా సంతపాకల సెంటర్ లో గుంతలు పడి బురదమయంగా ఉన్న రోడ్డును కంకరతో నింపి స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై జక్కుల సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, సొసైటీ ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథరాజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





## మత్తు పదార్థాలపై అవగాహన

**వాజేడు, జూన్ 23, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** వాజేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వాజేడు ఎస్సై జక్కుల సతీష్ మత్తు(డ్రగ్స్) పదార్థాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలు(డ్రగ్స్) అంటే హానికరమైన రసాయన పదార్థాలని, వాటిని వినియోగిస్తే వ్యసనానికి దారి తీస్తుందని, శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని, ముఖ్యంగా "డ్రగ్స్" అనే పదం చట్ట విరుద్ధమని, ఉత్పత్తి చేయడం, అమ్మడం నేరమని, డ్రగ్స్ కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.